# 4వ అధ్యాయం

అడ్మినిస్ట్రేటర్ పునరావాస సహాయం:

## 4.0 అడ్మినిస్ట్రేటర్ మరియు కమీషనరు పునరావాస సహాయ అధికారుల నియామకం, వారి అధికారాలు, విధులు.

4.1 భూ సేకరణ ఫలితంగా కుటుంబాల భూములు లేదా గృహాలనుండి తొలగించే ప్రమేయం ఉన్న ఏదేని ప్రాజెక్టు కోసం భూ సేకరణ సముచితమైనదని సంబంధిత ప్రభుత్వం సంతృప్తి చెందితే, దాని ప్రకటన ద్వారా ఆ ప్రాజెక్టు విషయంలో పునరావాస, సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జాయింటు కలెక్టరు హోదాకు తక్కువకాని ఒక అధికారిని ఆ ప్రాజెక్టుకు సంబంధించి అడ్మినిస్ట్రేటర్‌గా నియామకం చేయాలి.
అయితే, ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదైతే అట్టి నియామకాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి చేయాలి.

4.2 సంబంధిత ప్రభుత్వం సమకూర్చినట్లయితే అట్టి అధికారులు, ఉద్యోగులు, పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటర్‌కు సహాయ పడతారు.

4.3 సంబంధిత ప్రభుత్వం మరియు పునరావాస సహాయ కమీషనరుగార్ల పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణకు లోబడి, పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటరు ఆ ప్రాజెక్టుకు సంబంధించి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు (పిఎఎఫ్) అన్నింటికి పునరావాస సహాయం కల్పించేందు కోసం అన్ని చర్యలు తీసుకోవాలి.

4.4 పునరావాస సహాయ ప్రణాళికను రూపొందించడంలో మొత్తం నియంత్రణ, పర్యవేక్షణ, నిర్వహణ, పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటరుకు అప్పగించబడింది.

అడ్మినిస్ట్రేటరు, పునరావాస సహాయం అధికారాలు,విధులు:

4.5 సంబంధిత ప్రభుత్వం యొక్క ఏదేని సాధారణ ఉత్తరువు లేదా ప్రత్యేక ఉత్తరువుకు లోబడి, అడ్మినిస్ట్రేటరు, పునరావాస సహాయం, ఈ క్రింది విధులు, కర్తవ్యాలను నిర్వహించాలి:-

ఎ) నిర్వాసితులను తగ్గించుట, అవసరం ఉన్న సంస్థతో సంప్రదించి నిర్వాసేతర లేదా కనీస నిర్వాసిత ప్రత్యామ్నాయాలను గుర్తించుట.

బి) పునరావాస సహాయ పథకం / ప్రణాళికను తయారు చేస్తున్నప్పుడు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుట.

సి) షెడ్యూలు తెగలు, బలహీన వర్గాలకు చెందిన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల ప్రయోజనాలను పరిరక్షించుట.

డి) ఈ విధానంలోని 5వ, 6వ అధ్యాయాల క్రింద సూచించిన విధంగా పునరావాసం, సహాయ ముసాయిదా ప్రణాళిక / పథకాన్ని తయారుచేయుట. గిరిజన పిఎపిలు ఉన్న చోట, ముసాయిదా ప్రణాళిక / పథకాన్ని సంబంధిత ప్రాంతపు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి / డిటిడబ్ల్యుఓతో సంప్రదించి తయారుచేయుట.

ఇ) ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల ప్రతినిధులతోను, భూసేకరణ అవసరమైన సంస్థతో సంప్రదించి, భూ సేకరణలోని వివిధ అంశాలకు మరియు పునరావాస సహాయ కార్యక్రమాల కోసం అంచనా వ్యయంతో బడ్జెట్టును రూపొందించుట.

ఎఫ్)ప్రాజెక్టుకు మరియు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల పునరావాస సహాయం కోసం చాలినంత భూమిని సేకరించుట.

జి) ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు భూమిని కేటాయించి, ప్రయోజనాలను మంజూరు చేయుట.
హెచ్)సంబంధిత ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఎప్పటికప్పుడు అప్పగించే ఇతర విధులను నిర్వర్తించుట.

**అడ్మినిస్ట్రేటరు పునరావాస సహాయం అధికారాలను అప్పగించడం:**

4.6 ఈ విధానం క్రింద, అడ్మినిస్ట్రేటర్, పునరావాస సహాయంగారికి ఇవ్వబడిన పరిపాలక అధికారాలను / విధులను వారు పునరావాస సహాయం అధికారిగా పిలువబడే, ఆర్.డి.ఓ / సబ్ కలెక్టరు హోదాకు తక్కువగాని ఎవరేని అధికారికి, అడ్మినిస్ట్రేటర్, **పునరావాస సహాయంగారు** వ్రాతపూర్వకంగా అప్పగించవచ్చును.

4.7 ఈ విధానం క్రింద సంబంధిత ప్రభుత్వం నియమించిన అధికారులు, సిబ్బంది అందరూ పునరావాస సహాయం, అడ్మినిస్ట్రేటరు, **పునరావాస సహాయంగారి** అధీనంలో ఉంటారు.

**కమీషనరు పునరావాస సహాయం:**

4.8 ఈ విధానం వర్తించేటటువంటి ప్రాజెక్టులకు సంబంధించి, కమీషనరు / ప్రభుత్వ కార్యదర్శి హోదాగల ఒక అధికారిని, పునరావాస సహాయం కమీషనరుగా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

4.9 ఈ విధానం క్రింద ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల పునరావాస సహాయం కొరకు నియమించ బడిన అడ్మినిస్ట్రేటర్ పునరావాస సహాయం మరియు ఇతర అధికారులు, సిబ్బంది, కమీషనరు పునరావాస సహాయంగారి ఆధీనంలో ఉంటారు.

**కమీషనరు పునరావాస సహాయం-విధులు:**

4.10 పునరావాస సహాయ పథకాలు / ప్రణాళికల రూపకల్పనలో పర్యవేక్షణ, వాటి సక్రమ అమలు మరియు ఈ విధానంలోని 7వ అధ్యాయంలో పేర్కొన్న విధంగా ఇబ్బందులను తొలగించుటకు కమీషనరు బాధ్యత వహించాలి. గిరిజన పి.ఎ.పిలు ఉన్నచోట, పై బాధ్యతలలో కమీషనరు, గిరిజన సంక్షేమశాఖ ప్రమేయం కూడ ఉండాలి.